https://vijayamdaily.com

# విజయం

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

పేజీలు : 6

అక్షర సమరానికి నాంది..

శుక్రవారం/డిసెంబర్/30/2022

https://vijayamdaily.com


# బీజేపీని ఓడించడమే లక్ష్యం

-సీపీఎం దేశంలో నిజమైన ప్రతిపక్షం - బీజేపీ రిక్రూట్మెంట్ ఏజెంట్ గా కాంగ్రెస్

-సంక్షేమం ఉచితం కాదు.. ప్రజల హక్కు - సంక్షేమంలో కేరళ సర్కార్ నెంబర్ వన్

విద్యా,వైద్యంలో నెంబర్ వన్ విజయన్ సర్కార్- బీజేపీ ఎన్ని ఎత్తులేసిన కేరళను కదిలించలేకపోతున్నాయి

-రాజకీయ ఏజెంట్లుగా గవర్నర్లు-ఒకే దేశం, ఒకే విధానం రాష్ట్రాల హక్కులు హరించడమే.

- బీజేపీయేతర రాష్ట్రాల్లో ఫెడరల్ వ్యవస్థకు విఘాతం

- సామాజిక వివక్షకు, మైనార్టీలపై వాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్నాం

-గిట్టుబాటు ధర కోసం కొట్లాడాలి-హక్కుల కోసం పోరాడే సీపీఐ(ఎం) బలపర్చాలి

-ఖమ్మం జిల్లా కేంద్రంగా సీపీఎం గెలవాలి-కార్యకర్తలు సైనికులవ్వాలి

-తెలంగాణ ప్రజలకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పిలుపు

-ఖమ్మంలో కదంతొక్కిన కమ్యూనిస్ట్ మార్క్సిస్ట్ పార్టీ



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

కులమతాలకు, జాతిబేదం లేకుండా అన్నదమ్ముళ్లవలే కలిసుండే భారతదేశంలో మతతత్వంతో పెంచిపోషిస్తూ, హిందుత్వ ప్రేరణతో దేశజాతిని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు పన్నుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చేసి, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించడమే లక్ష్యంగా మనమంతా పనిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందని కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు ఏమాత్రం ఉచితాలు రాదు. అవి ప్రజల హక్కు' అని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పునరుద్ఘాటించారు. కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న ప్రైవేటు, ఆర్థిక విధానాలు వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చాం

2



## రైల్వే అధికారులపై నామ ఆగ్రహం

### ఖమ్మం రైల్వే స్టేషన్ ను తనిఖీ చేసిన నామ

### మోడల్ స్టేషన్ గా ఖమ్మం రైల్వే స్టేషన్



**ఖమ్మం డిసెంబర్ 29(విజయంన్యూస్):** రైల్వే అధికారుల పై బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం ఎంపీ నామ ఖమ్మం రైల్వే స్టేషన్ ను సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఖమ్మం రైల్వేస్టేషన్ లో సౌకర్యాలు లేమి పైఅధికారుల పై మండిపడ్డారు. నిర్మాణంలో ఎస్కలేటర్ ను, ప్లాట్ ఫాం మొత్తం తిరిగి, పారిశుద్ధ్యం, ప్లాట్ ఫాం పరిశీలించారు. స్టేషన్ లో మంచినీటి కేబిన్ మూసి ఉండడంతో అధికారుల పై

మిగతా 2లో..

### జాతీయ రహదారి పనులను త్వరగా

## పూర్తి చేయండి

### ఖమ్మం-సూర్యపేట జాతీయ రహదారి పనులను పరిశీలించిన కలెక్టర్



2

## శ్రీ నృసింహ సేవా వాహిని



2

# బీజేపీని ఓడించడమే లక్ష్యం






(మొదటిపేజీ తరువాయి)

. కేంద్రం వల్లించే ఒకే దేశం ఒకే విధానం.. ఒకేభాష పేరుతో ముందుకెళ్లడం, కనీసం రాష్ట్రాలను సంప్రదించకుండా పార్లమెంటులో ఇష్టానుసారంగా చట్టాలు చేసుకుంటూ పోవడం రాష్ట్రాల హక్కులను హరించడమేనని అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడో మహాసభ ప్రారంభం సందర్భంగా గురువారం ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో బహిరంగ సభను నిర్వహించారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయన్ మాట్లాడారు. ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన సుందరయ్య బసవపున్నయ్యలను దేశానికి ఇచ్చిన గడ్డపై మాట్లాడటం గర్వంగా ఉందని చెప్పారు. తెలంగాణ వైతాంగ సాయుధ, ముదిగొండ భూ పోరాటాలను స్మరించుకున్నారు. ముదిగొండ అనురులకు జోహార్లు అర్పించాడు. వలసవాద వ్యతిరేక పోరాటాల స్ఫూర్తిని కేంద్ర పెద్దలు మంటగలుపుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని పక్కనబెట్టి దేశ సమగ్రతను దెబ్బతీసేలా మతవాదాన్ని మతోన్మాదులను నెత్తికెత్తుకుంటున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ తీరును ఎండగట్టారు. గార్చే సావర్కర్లను కీర్తిస్తూ మత ఉద్రిక్తతలను రచ్చగొట్టడాన్ని తప్పుబడ్డారు. జాతీయ వాద నిర్వచనాన్ని హిందుత్వ శక్తులు మార్చేస్తున్నాయని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ఎస్ఈ స్వాతంత్ర్యపోరాటంతో ఎటువంటి సంబంధంలేదని స్పష్టంచేశారు. బ్రిటిష్ వాళ్లకు క్షమాపణలు చెప్పి వారి అరుగులకు మడుగులడైన గోల్వాల్బద్ బ్రిటిషు వ్యతిరేకంగా పోరాడవద్దని చెప్పారని అన్నారు. ఉన్నా కంటే ముందే రెండు దేశాలు సద్ధాంతాన్ని సావర్సన్ ప్రతిపాదించాడని గుర్తుచేశారు. దేశంలో మొర్జీ వర్గాలైన భళిత, ఆదివాసి, మహిళలు నిరంతరం దారులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కులం, మతం, జాతి భాష వైషమ్యాలు సృష్టిస్తూ దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి కార్మిక ఐక్యతను దెబ్బతీసేందుకు కేంద్రంలో పెద్దలు ప్రయత్నిస్తున్నారని అన్నారు. హిందీ భాషను బలవంతంగా దేశంపై రుద్దటం అందులో భాగమేనన్నారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదనీ. మాతృభాషలను బలవంతంగా నిర్వీర్యంచేసేలా హిందీని రుద్దటం సహేతుకం కాదని హితవు పలికారు. జాతి వ్యతిరేక శక్తులను అభ్యుదయ ప్రజాస్వామ్యవాదులు ఎదుర్కోవాలన్నారు. ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ సంఘ్ పరివార్ శక్తులు: దేశంలో స్వైనవిహారం చేస్తున్నాయన్నారు. యూపీ. ఒడిశాలో దారుల్లో గాయపడ్డ మైనార్టీలకు అండగా ఉ న్నాయనీ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కొనసాగుతున్న సామాజిక వివక్షలకు వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పారు. మతపరమైన నిరంకుశత్వాన్ని నిసిగ్గుగా బీజేపీ దేశంపై రుద్దుతున్నదనీ, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా సంఘటితంగా కదంతొక్కాలని పినరయి విజయన్ పిలుపునిచ్చారు. వ్యవసాయం, సహకారం, విద్యుత్, శాంతిభద్రతలకు సంబంధించిన బిల్లులను రాష్ట్రాలను సంప్రదించకుండా నిరంకుశంగా కేంద్రం చట్టాలు చేస్తుందని విమర్శించారు.

**బీజేపీ రిక్రూట్మెంట్ ఏజెంట్ గా కాంగ్రెస్**

భారతదేశం మతతత్వ పిచ్చితో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కషాయదళం ముందుకు వస్తున్న తరుణంలో మతత్వాన్ని అడ్డుకుని భారతదేశ ప్రజలందరు ఒక్కటే అని చాటిచెప్పాల్సిన కాంగ్రెస్ పార్టీ చేతులేత్తేసిందని, ప్రస్తుతం బీజేపీ రిక్రూట్మెంట్ ఏజెంట్ గా పనిచేస్తుందని కేరళ సీఎం విజయన్ ఆరోపించారు. కష్ట సమయంలో ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రధాన ప్రతిపక్ష పార్టీ పసలేని రాజకీయాలు చేస్తుందన్నారు. దీంతో బీజేపీ నేతలు ఎగరిపడుతున్నారని, అనేక రాష్ట్రాలపై వాలిపోతూ ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. అనేక రాష్ట్రాల్లో రాజ్యంగబద్దంగా గెలిచిన ప్రభుత్వాల మధ్య చిచ్చుపెట్టి విడదీసి తమ పార్టీలను ప్రభుత్వాలుగా మార్చుకున్నారని, రాజ్యంగాన్ని తుంగలో తొక్కేస్తున్నారని ఆరోపించారు. కేరళ రాష్ట్రంపై కూడా అనేక సార్లు కేంద్రప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసిందని, కానీ మోదీ,షా ప్రయత్నాలు, వారి ఆటలు కేరళ రాష్ట్రంలో నడవలేదన్నారు. గవర్నర్ల చేత చేయాల్సిన ఇబ్బందలున్ని చేస్తున్నారని, అయినప్పటికి కేరళ రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివద్దికి నష్టం జరగలేదన్నారు. ప్రజలందరికి సంక్షేమ పథకాలను అద్భుతంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం కేరళ రాష్ట్రమని అన్నారు.

**గవర్నర్లను ఏజెంట్లుగా వాడుకుంటున్న బీజేపీ**

బీజేపీ రాష్ట్రాల్లో గవర్నర్లను రాజకీయ ఏజెంట్లుగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వాలను బలహీన పర్చేందుకు కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. మతోన్మాదం ముసుగులో నూతన ఆర్థిక విధానాలను ప్రజలపై రుద్దడంతో కార్పోరేట్లు మరింత ధనికులు పేదలు మరింత పేదలవుతున్నారని చెప్పారు. దేశం సాధించిన ఘనత క్రమేపీ మసకబారుతుందన్నారు. వామపక్షాల పోరాటాలతో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశంలో 20 నుంచి 24 ఏండ్ల మధ్యనున్న 43శాతం యువతను మోడీ సర్కారు నిరుద్యోగులుగా మార్చిందన్నారు. 2017-18 నుంచి 2019-20 వరకు దేశంలో మూడుశాతం సంఘటిత కార్మికులు అసంఘటిత కార్మికులు మారాలని తెలిపారు. చేతులో కార్మికులకు కనీసం ఈఎ పీఎస్, ఇతర పథకాలేవీ వర్తించని పరిస్థితి దేశంలో ఉందని చెప్పారు. 82శాతం కార్మికులకు రక్షణ లేదనీ, సంళీకృత ఆర్థిక విధానాలతో రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 16వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. బడ్జెట్లో రైతుల వాటాను 5శాతం నుంచి మూడు శాతానికి తగ్గించిన తీరును వివరించారు. సీఎం కిసాన్ స్కీంలో 67శాతం మంది లబ్ధిదారులకు కోత విధించారని తెలిపారు.

**దేశంలోనే కేరళ ప్రభుత్వమే నెంబర్ వన్**

ఎన్ఎప్పి పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను బీజేపీ ప్రభుత్వం అమ్మేస్తున్నారనీ. శాశ్వత ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక వైపు దేశంలోని అనేక ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తుంటే కేరళ రాష్ట్రంలో కేంద్రప్రభుత్వం అమ్ముతున్న ఆస్తులను తమ ఎల్డీఎఫ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు టేకోవర్ చేసి కొత్త ఉద్యోగాలను సృష్టిస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా విద్యా వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పోతున్నామన్నారు. దీని ఫలితంగా విద్య, వైద్య రంగాల్లో కేరళదేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని పలు నివేదికలు చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దేశంలోనే నెంబర్ ప్రభుత్వం కేరళ ప్రభుత్వమని కేంద్రప్రభుత్వ సంస్థలే నివేదికలను అందిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం కమ్యూనిస్టు ప్రభుత్వమని అన్నారు. తమ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉందని వివరించారు. దేశంలోనే దినసరి కూలి రూ. 830 ఇస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం కేరళ అని చెప్పారు. దేశంలో ప్రతిపక్ష పాత్రను కాంగ్రెస్ పోషించడంలేదని విమర్శించారు. బీజేపీ రిక్రూట్ మెంట్ ఏజెన్సీగా మారిందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల పక్షానే పోరాడుతున్న సీపీజ(ఎం) నిజమైన ప్రతిపక్షం అని చెప్పారు. దేశ ప్రజల హక్కుల రక్షణకు ప్రజలందరూ సీపీఐ(ఎం) ని బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శి నారయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తదితరులు హాజరైయ్యారు.




# రైల్వే అధికారులపై నామ ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎందుకు మూశారు. ప్రయాణీకులకు మంచినీళ్లు ఎలా? అని ప్రశించారు. వెంటనే మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మురుగునీటి కాల్వను పరిశీలించి, శాశ్వత ప్రాతిపదికన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు.గ్రీనరీని అభివృద్ధి చేసి, స్టేషన్ ను సుందరంగా తీర్చి దిద్దాలని సూచించారు. గ్రీనరీ ఏర్పాటు సక్రమంగా చేయలేకపోవడంతో అధికారుల పై ఆగ్రహం వ్యక్తంచేశారు. సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. సీసీ కెమెరా లు 8 ఉన్నాయని, ఇంకా 60 దాకా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. దొంగతనాల నిరోధానికి సీసీ కెమెరాలు మరిన్ని ఏర్పాటు చేయాలని కోరారు. స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టేషన్ బయట ఆటో కార్మికుల కు కోసం ఆటోలు నిలుపుదల కోసం ఆటో షెడ్డు , మంచినీటి ట్యాప్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్టేషన్లో ప్రత్యేకించి ప్రయాణీకులతో మాటా ్లడారు. అనంతరం సారథి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదిత ప్రదేశాన్ని పరిశీలించి, నిర్మాణానికి ఆవరోదంగా ఉన్న సమస్యలను పరిష్క రించి, నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు కోరారు.

**తెలంగాణ రైల్వే ప్రాజెక్టులపై కేంద్రం వివక్ష**

రైల్వే కి సంబంధించి కేంద్రం వద్ద చాలా పెండింగ్ లో ఉన్నాయని, ఈ విషయంలో కేంద్రం నుంచి సరైన మద్దతు లభించడం లేదని ఎంపీ నామ నాగేశ్వరరావు రైల్వే తీరుపై మండిపడ్డారు. ఖమ్మం రైల్వేస్టేషన్ పరిశీలన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణా లో రైల్వే స్టేషన్ల ఆ ఆభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి మోడల్ స్టేషన్ల గా అభివృద్ధి చేయాలని కేంద్ర రైల్వే మంత్రిని కోరడంతో పాటు పార్లమెంట్ లో కూడా ప్రస్తావించడం జరిగిందని అన్నారు. రెండు ఏళ్ల క్రితం సీసీ కెమెరాలు, ఎస్కరేటర్లు ఏర్పాటు చేయాలని కోరినా ఇంతవరకు పూర్తి కాలేదన్నారు.ఖమ్మం స్టేషన్ ను మోడల్ స్టేషన్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.ఆ మేరకు ఇప్పటికే సంబంధిత కేంద్ర మంత్రి తోను, అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు.ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ సురభి తో పాటు రైల్వే అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనులను త్వరగా పూర్తి చేయండి

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రహదారి విస్తరణ మిగులు పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఖమ్మం-సూర్యాపేట నేషనల్ హైవే 365 బిబి రహదారిని 4 వరసల రహదారిగా విస్తరణకు చేపట్టుచున్న పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. తల్లంపాడు, లోక్యా తాండ ల వద్ద నిర్మిస్తున్న వంతెనల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. హతియా తాండ గ్రామం వద్ద మీడియం ఓపెన్ చేసి, గ్రామానికి హైవే చేరుటకు అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలు కోరగా, హైవే పై ప్రయాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నుండి సూర్యాపేట వరకు రహదారి విస్తరణలో భాగంగా పనులు చేపట్టినట్లు, పనులు 90 శాతానికి పైగా పూర్తయినట్లు తెలిపారు. పూర్తయిన ప్రాంతానికి సంబంధించి రాకపోకలు జరుగుతున్నట్లు ఆయన అన్నారు.

# శ్రీ నృసింహ సేవా వాహిని

(భద్రాచలం-విజయంన్యూస్)

మానవ జీవితం ఒక నీటి బుడగ లాంటిది.అది సత్యం అని ప్రతి మానవుడికి తెలిసిన విషయ0. అలాంటి మానవ జీవితం లో పుణ్యాన్ని సంపాదించాల్సిన మనం పుణ్యం మాట పక్కకు పెట్టి పాపాన్ని జాగ్రత్తగా మూట కట్టుకుంటున్నాము. ఈర్ష్య ,ద్వేషం,కుళ్లు కోపం కుతంత్రాలు ఇదేనా మన జీవన మంత్రం మన జీవితం గురించి ఒకసారి ఆలోచించండి. మనం ఏది పొగోట్టుకున్న తిరిగి వాటిని పొందడం చాలా కష్టం గౌరవం,ప్రేమ నమ్మకం ఇవి పోతే తిరిగిరావడం చాలా కష్టం కోట్లకు డబ్బు ఉన్న ఒక నిమిషం ప్రాణం తిరిగి తేవడం ఏ వైద్యుడికి కుదరదు ఎంత డబ్బు ఎంత పలుకుబడి ఉన్న కోన ఊపిరి తిరిగి తేలేము అనేది సత్యం ఇప్పటి కాలములో ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేదాకా మన ప్రాణం మీద మనకు నమ్మకం ఉండదు. ఎందుకంటే వితం ఒక చదరంగం లాంటిదిజీవితం అనే చదరంగం లో ప్రతి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మానవత్వం తో కూడిన మనస్సు మనతో ఉంటే నలుగురికి సంతోషం పంచె హృదయం మనది అయితే అంతకుమించి ఆస్తులు ప్రత్యేకంగా సంపాదించాల్సిన అవసరం లేదు. కావున మనం ఎవరికి మంచి చేయకపోయినా పర్లేదు ఇంకోకరికి హాని చేయకుండా మన జీవితం లో పాపం పుణ్యం భగవంతుడు అనే కర్మ సిద్ధాంతం కొంచెం అయిన పాటిస్తే తప్పక మోక్షం లభిస్తుంది. నారు పోసిన భగవంతుడు నీరు పోయకుండా ఉంటాడా అలాంటి భగవంతుడుని వదిలి తాత్కాలిక ఆనందం సుఖాల కోసం ఎక్కడో వెతుకుతూ ఉంటాము. ఇప్పటికి అయిన మనం మానవుడికి సేవ చేస్తూ మాధవుడికి దగ్గర అవుదాం

# సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

## ఎమ్మెల్యే రాములు నాయక్ తోనే గ్రామాల అభివృద్ధి -అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్





**కారేపల్లి డిసెంబర్29 (విజయం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీయే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ పిలుపునిచ్చారు. గురువారం కారేపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆదేశానుసారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎమ్మెల్యే రాములు నాయక్ నాయకత్వంలో పార్టీ బలోపేతం కోసం పని చేయాలనీ, అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ సీఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలన్నారు. మండలంలోని గ్రామగ్రామాన టీఆర్ఎస్ పార్టీని ఎదురులేని శక్తిగా మార్చేందుకు ఎమ్మెల్యే రాములు నాయక్ సారథ్యంలో కలిసికట్టుగా ముందుకు సాగుదామన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శకుంతల మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం లేదని. తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి దేవాలయంలో ఏసీపి వెంకటేష్ పూజలు



**ఏన్కూర్, డిసెంబర్ 29 (విజయం న్యూస్)**

ఏన్కూర్ లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గురువారం కల్లూరు ఏసిపి ఎన్ వెంకటేష్ ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవంలో ఏసీపీ వెంకటేష్ పాల్గొని అనంతరం పూజలు చేశారు. దేవాలయ నిర్మాణంలో సహాయ సహకారాలు అందించిన ఎసిపిని దేవాలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఆ తరువాత గార్లగొడ్డు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కూడా ఏసీపీ వెంకటేష్ పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతుబంధు మండల కన్వీనర్ మేడా ధర్మారావు, లాలూ నాయక్, పోడకంటి వెంకట నరసయ్య, అత్తలూరి కోట చారి, పోడకంటి పాపా చారి, శ్రీ రామోజు నరసయ్య చారి, సీనియర్ జర్నలిస్ట్ జె కృష్ణమాచారి, కొరివి భాస్కరాచారి, మోడేపల్లి నరసింహ చారి, కృష్ణమాచారి, ఉరిమెళ్ళ లింగాచారి, కోటా చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కు వినతి పత్రం అందజేసిన ముదిరాజు మహాసభ సంఘం నాయకులు....

### ముదిరాజు మహా సభ అభివృద్ధికి సహకరించాలి...

### ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్.



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 (విజయం న్యూస్):-**

ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షుడు బోల్లు దేవేందర్ అధ్వర్యంలో ములుగు నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క  క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకత్వం.  సీతక్క ను కలిసి సంఘం అభివృధికి, కమ్యూనిటీ హాళ్లకు మీ సహాయ సహకారాలు అందించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గానికి అందరికీ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క గారికి  మర్యాదపూర్వకంగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సన్మానిచడం జరిగింది.తదుపరి పలు అంశాలపై, సమస్యలపై  వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో  తెలంగాణ ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు  శానబోయిన వెంకటమల్లు ముదిరాజ్, ములుగు నియోజక వర్గం ఇంచార్జ్ చిటమట రఘు , ములుగు జిల్లా ముదిరాజ్ మహాసభ  ప్రధాన కార్యదర్శి గండి కుమార్ , మత్య పారిశ్రామిక సహకార సంఘం రామప్ప అధ్యక్షులు సాదు రఘు , కాంగ్రెస్ పార్టీ ఫిషరీస్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి ,జిల్లా నాయకులు మోర రాజమౌళి  ,కార్య దర్శులు పెద్ది నర్సింహా రావు, బాబు ముదిరాజ్, రెడ్డి  గనపతి ముదిరాజ్ ,పాల్గొన్నారు.

## శబరిమలై కి 4 సారి సైకిల్ యాత్ర



**అశ్వాపురం, డిసెంబర్ 29,(విజయం న్యూస్)**

మండలంలోనిజగ్గారం  గ్రామానికి చెందిన గురుస్వామి బాలినేని శ్రీను ఇప్పటి వరకు శబరిమలైకు 15 సార్లు వెళ్లారు. అందులో మూడు సార్లు సైకిల్ యాత్ర చేశారు. ఇప్పుడు నాలుగోసారి అశ్వాపురం అయ్యప్ప దేవాలయం నుండి శబరిమలై కు గురువారం సైకిల్ యాత్ర ప్రారంభించారు. వారు ఎటువంటి ఆటంకం లేకుండా శబరిమలైకు చేరుకోవాలని స్వాములందరు కోరుకుంటూ స్వామిని సాగనంపారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ నేను సైకిల్ పై శబరిమలైకి చేరుకోవటానికి 11 లేదా 12 రోజులు పడుతుందని, మార్గ మధ్యలోనే బిక్ష చేసుకుంటూ వెళ్తానని అన్నారు.

## బీఎస్పీ తీర్థం పుచ్చుకున్న ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు అల్లెంకోటి



**మణుగూరు రూరల్ డిసెంబర్ 29 (విజయం న్యూస్).**

బహుజన సమాజ్ పార్టీ విధి విధానాలు నచ్చి బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మరియు బీఎస్పీ సీనియర్ నాయకులు నల్లగట్ల రఘు ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్  సమక్షంలో రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్  చేతుల మీదుగా తెలంగాణ తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు అల్లెంకోటి తన బృందంతో తెలంగాణ బి ఎస్ పి రాష్ట్ర కార్యాలయంలో  బిఎస్పి కండువా కప్పుకొని గురువారం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా అలంకోటి మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ బహుజనుల బతుకుదెరువును బాగు చేసే పార్టీ అని దానికి అనుగుణంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్  ఆలోచన విధానం తనకెంతో నచ్చిందని ఆయన పని విధానం ఆకర్షితులై ఈ పార్టీలో చేరడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.బీఎస్పీ పార్టీ ఆదివాసీల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందని పోడు భూముల సమస్యలను పరిష్కరించి గిరిజనులకు పట్టాలి ఇప్పించుటకు నిరంతరం పోరాడుతుందని గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నటువంటి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్  పక్షాన మనం నిలబడితే తప్పకుండా బహుజన రాజ్యం సిద్ధించి బహుజనులకు తగు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్  ఆదివాసీల యూనివర్సిటీ కోసం నిరంతరం పార్లమెంట్ లో పోరాడుతున్నారని ఆయన తెలిపారు.రానున్న ఎన్నికల్లో పినపాక గడ్డమీద బహుజన సమాజ్ పార్టీ జెండా ఎగరేసి బహుజన రాజ్యాధికారాన్ని తీసుకొస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈ ఈ కార్యక్రమంలో లిబీఎస్పీ నాయకులు ఇసంపల్లి శివకుమార్,నారా పోగు దుర్గాప్రసాద్,కొమరం సైదులు,మడకం శ్రీనివాస్ గోగ్గల నారాయణ కొమరం శ్రీను సోయం సుక్కన్న,పునేం రవి, ముగేష్,పునేం పెద్ద రవి, మీడియం రమేష్,సోంబాబు, పునెం రమేష్ పాల్గొన్నారు.

## వల్లభనేని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి

**ఏన్కూరు, డిసెంబర్ 29 (విజయం న్యూస్)**



మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో మృతి చెందిన వల్లభనేని అప్పారావు కుటుంబాన్ని గురువారం వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి పరామర్శించారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.  ఈ కార్యక్రమంలో తాళ్లూరి అప్పారావు, అమరనేని వీరభద్రం, మాధవరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# సమస్యల నిలయం.. బస్టాండ్

**మురుగు నీటితో దర్శనమిస్తున్న బస్టాండ్ ఆవరణ.**
**రోడ్డుకు చేరిన ఆర్టీసీ సేవలు. పేరుకుపోయిన డ్రైనేజీలు.**
**ఆర్ – అధికారుల అలసత్వమే రహదారిపై వెలుస్తున్న దుకాణాలకు నిదర్శనం.**
**డ్రైనేజీలు శుభ్రం చేయాలని ప్రజల ఆందోళన.**

"ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు దవఖానాలకు భారీ మూల్యం చెల్లించక తప్పదనే చెప్పాలి. బస్టాండ్ లో నిర్వహించాల్సిన ఆర్టీసి సేవలు ప్రధాన రహదారికి చేరాయి. కనీసం వారు కూడా బస్టాండ్ ఆవరణలో నిలువలేని పరిస్థితి నెలకొందంటే ఎలాంటి దుర్భర పరిస్థితి ఏర్పడిందో కళ్లకు కనిపిస్తుంది."




**నూగురు వెంకటాపురం/డిసెంబర్ 29/విజయం న్యూస్:–**
కరోనా బీఎఫ్ 7 విజృంభిస్తున్న రోజులివి. శుభ్రతే శ్రీరామ రక్షని వైద్యులు చెబుతున్న మాట.ప్రజల్లో వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో శ్రద్ధ వహిస్తున్నాయి. అధికారులు వాటిని పాటించేలా ఆదేశాలిస్తున్నాయి. కానీ కొందరు అధికారులు ఆ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారు. ఈ మాట మారుమూల ఏజెన్సీ ప్రాంతమయిన వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్టీసీ అధికారులకు వర్తిస్తుంది. ఇక్కడ ఉన్న బస్టాండ్..సమస్యల స్టాండ్ గా మారింది. కోవెలను తలదన్నే రద్దీ ప్రదేశం ఏదైనా ఉందంటే అది ఒక్క బస్టాండ్ అనే చెప్పాలి. అటువంటి బస్టాండ్ అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఆవరణ మొత్తం మురుగునీటితో, చెత్తాచెదారంతో ప్రతినిత్యం దర్శనమిస్తుంది. ఎటు దిక్కు చూసిన అక్కడి ప్రదేశం కుప్ప తొట్టిని తలపిస్తుంది. పేరుకు పోయిన చెత్త, పెరిగిన చెట్ల చాటు కొందరు ఒకటికి వెళ్తే, మరికొందరు రెంటికి వెళ్తుంటారు. ఒకవైపు చెడు వాసన, మరో వైపు చూడకూడని దృశ్యాలతో ప్రయాణికుల ఇక్కట్లు నింగి కంటుతున్నాయి. డ్రైనేజీలకు దిగువన బస్టాండ్ ఉండడంతో మురుగు నీరు ఆవరణాన్ని కమ్ముతుంది. ఇటువంటి అనేక సమస్యలతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. కరోనా కాటు కంటే అపరిశుభ్రత కాటు ఖాయమని ప్రజలు వాపోతున్నారు.
**ఆర్టీసీ అధికారుల ప్రగల్బాలు:** ఈ మధ్యకాలంలో ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సమస్యలు పరిష్కారం దిశగా ఓ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశం ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిందేనని అధికారులు ప్రకటన చేశారు. సమావేశం జరిగి కొద్ది రోజులు గడవక మునుపే ఇటువంటి సమస్యలు తలెత్తడంతో ఆర్భాటాలకే అధికారుల ప్రగల్బాలు పరిమితం అయ్యాయని మండల ప్రజలు వారి పనితీరును హెద్దేవ చేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది డ్రైనేజీలను శుభ్రం చేయాలంటే వాటిని ఆక్రమించిన దుకాణదారులతో అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకుంటుందని చెప్పుకొస్తున్నారు. రహదారిని ఆక్రమించిన వారిని ఆర్ – బి అధికారులు తొలగిస్తే డ్రైనేజీ శుభ్రపరిచేందుకు అణువుగా ఉంటుందని గ్రామపంచాయతీ వాదన.
**ఆర్ – బి అధికారుల అలసత్వం :** మండల కేంద్రంలో ప్రధాన రహదారికి ఇరువైపులా నూతనంగా అనేక దుకాణాలు వెలుస్తున్నాయి. రహదారిని ఆక్రమించేవారు రోజురోజుకు పెరుగుతుండడంతో రహదారి వెడల్పు తగ్గి వాహనదారులకు సౌకర్యం కరువు అవుతుంది. రహదారి పైకి చిరు వ్యాపారస్తుల సాకుతో కొందరు శాశ్వత వ్యాపారాలకు అణువుగా ఉండేందుకు డ్రైనేజీలపై రేకులతో నిర్మాణం ఏర్పాటు చేసుకుంటున్న దృశ్యాలు అక్కడక్కడ కనిపిస్తుంటాయి. ముఖ్యంగా మూల మలుపుల వద్ద అమితంగా రహదారిని ఆక్రమించడంతో పలుసార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు అలసత్వం వీడడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి వాహనదారులకు, ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# వైభవంగా బ్రహ్మంగారి కళ్యాణం

**–ముగిసిన వార్షికోత్సవ పూజలు –ఘనంగా అన్నదానం**




**ఏన్కూరు, డిసెంబర్ 29 (విజయం న్యూస్)**
ఏన్కూర్ లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవ పూజలు గురువారం సాయంత్రం ముగిశాయి. చివరి రోజున బ్రహ్మంగారు–గోవిందాంబాల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అన్నం సేవా ఫౌండేషన్‌లో అన్నదానం



**(ఖమ్మం–విజయం న్యూస్)**
ప్రత్యూష పుట్టినరోజు సందర్భంగా అన్నం సేవా ఫౌండేషన్ లో ఉండే అనాధలకు , దివ్యాంగులకు , వయో వృద్ధులకు మరియు మతిస్థిమితం లేని వ్యక్తులకు అన్నం సేవా ఫౌండేషన్ అధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు సమక్షంలో అన్నదాన కార్యక్రమము ను నిర్వహించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు సిరి సంపదలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధు వెంకట నారాయణ మూర్తి, ఉమాదేవి , ఉజ్వల్, లక్ష్మణరావు, భద్రగిరి, వెంకటరామయ్య, రాజలింగయ్య, అనంతరామయ్య, గంధ అనురాగ ప్రసాద్, శివరామకృష్ణ, నరసింహమూర్తి, శారద, వేణుగోపాల్, రాజేశ్వర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## భూస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియాను వినియోగించండి

**– క్షేత్ర ప్రదర్శన చేసిన కూసుమంచి ఏవో వాణి**



**(కూసుమంచి–విజయం న్యూస్)**
కూసుమంచి మండలంలోని గట్టు సింగారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి భాస్వరం కరిగించే బ్యాక్టీరియా ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. లోడిగ యుగంధర్ క్షేత్రంలో పిఎస్బి ద్రావణంలో నారు కట్టలు ముంచే పద్ధతి ద్వారా ప్రదర్శన క్షేత్రాలను రైతులకు చేసి చూపించారు.భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పి ఎస్ బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా, నారు కట్టలు ముంచే పద్ధతి ద్వారా మరియు ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువు లో ఒక లీటర్ పి ఎస్ బి ద్రావణాన్ని కలిపి చల్లుకోవాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంశీకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## మద్యం దోపిడీని అరికట్టాలి



**నూగురు వెంకటాపురం/డిసెంబర్ 29/విజయం న్యూస్:–**
ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అదనంగా మద్యాన్ని విక్రయిస్తూ బడుగు బలహీన వర్గాల జేబులకు చిల్లులు వేస్తున్న యాజమాన్యం దోపిడిని అరికట్టాలని మహజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో మండల మేజిస్ట్రేట్ అంటి నాగరాజుకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు.ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గుగ్గిళ్ళ నరేందర్ మాదిగ మాట్లాడారు. మండల కేంద్రంలో ఉన్న మద్యం దుకాణాన్ని జన సంచారానికి దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ధరల పట్టికను, సమయపాలన పాటించకుండా, ఎమ్మార్పీ ధరలను మించి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్న యాజమాన్యం పై కేసులు నమోదు చేయాలన్నారు. పాఠశాలలు, దేవాలయాల లు సమీపంలో ఉన్న బెల్టు షాపులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జడ్పీటిసి సకినాల భవానినీ పరామర్శించిన జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్...



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 (విజయం న్యూస్):-** ములుగు జడ్పీటిసి సభ్యురాలు శ్రీమతి సకినాల భవాని అమ్మమ్మ మేడిపల్లి వీరలక్ష్మి గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. గురువారం సాయంత్రం బ్యాంక్ కాలనిలో ములుగు జడ్పీటిసి సకినాల భవాని, వారి కుటుంబ సభ్యులను వారి స్వగృహ ంలో కలుసుకొని భాదాప్తి హృదయంతో తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతురాలు వీరలక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆ భగవంతుడు వారీ కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ , ముదుతన పల్లి మోహన్,చెన్న విజయ్,బైకానీ ఓదెలు, బల్గురి నవీన్ పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించిన ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 (విజయం న్యూస్):-** వేంకటా పూర్ మండలం రామంజా పూర్ గ్రామములో గురువారం కమ్యూనిటీ హాల్ భూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించి, పరిశీలించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి , మండల అధ్యక్షులు చెన్నోజు సూర్య నారాయణ, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్,స్థానిక సర్పంచ్ తుమ్మేటి రాజీ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొంతర వేని కుమార్,గ్రామ కమిటీ అధ్యక్షులు కట్ల రాజు సుధాకర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



**కారేపల్లి డిసెంబర్29 (విజయం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాల్కెనఘటన కారేపల్లి మండలం ఎర్రబోడు సమీపంలో జరిగింది. కమలాపురంకు గ్రామానికి చెందిన కొల్లి నరేందర్ ఎర్రబోడులో అమ్మమ్మ ఉపెర్ల భాగ్యమ్మ మృతి చెందటంతో అమె సంస్మరణ కార్యక్రమాన్ని మోటర్ సైకిల్పై హాజరై తిరుగు ప్రయాణమైనాడు.ఎర్రబోడు సమీపంలోని లోతు వర్రె వద్ద రహదారి బాగ లేక పోవటంతో మోటర్ సైకిల్ అదుపుతప్పి పక్కనే ఉన్న గోతిలో పడి పోయాడు. దీంతో నరేందర్ కాలి విరిగింది. బాధితుడుని ఖమ్మం అసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

### సర్వర్ చారిటబుల్ ట్రస్టు - ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం అందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా..

**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 (విజయం న్యూస్)** నిరుపేద కుటుంబానికి సాయం అందించిన ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు ,ములుగు మండల కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన సుడిది మల్లయ్య అనారోగ్యంతో ఇటీవలే మరణించారు,ములుగు మండల సుడిది మల్లయ్య,సుభద్ర దంపతులకు ముగ్గురు కూతుళ్లు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు,కొన్ని సంత్సరాల క్రితం సుభద్ర అనారోగ్యంతో మరణించారు,మల్లయ్య కూలీ పనులు చేస్తూ పిల్లల ఆలనాపాలనా చూసుకునేవాడు,ఇటీవలే మల్లయ్య కూడా అనారోగ్యంతో మరణించడంతో పిల్లలు ఒంటరిగా మిగిలారు, వీరి పరిస్థితిని గ్రామస్థులు సబ్ రిజిస్ట్రార్ తస్లీమాకు తెలపగ ,విషయం తెలుసుకున్న తస్లీమా గురువారం వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఆయన మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు, ఇలాంటి



సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు,అమ్మాయిలకు అన్ని వేళలా అండగా ఉంటానని తస్లీమా తెలిపారు,సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు,తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజల దేవుడు సీఎం కేసీఆర్.



**అశ్వాపురం, డిసెంబర్ 29, (విజయం న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని తుమ్మలచెరువు గ్రామ పంచాయతీ భీమవరం గ్రామంలో పాయం అర్జయ్య కి సీఎం సహాయనిధి నుంచింజూరైన రూ 24,000/బి విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్వయంగా వారి స్వగృహమునకు వెళ్లి లబ్ధిదారుడికి అందజేసిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్. ఈ సందర్భంగా జడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ, కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ నిరుపేదల ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ మానస పుత్రిక అయినటువంటి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ తో పాటు రైతు బంధు , దళిత బంధు వంటి అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే నవ శకానికి నాంది పలికిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా సంక్షేమ కార్యక్రమలు నిర్వహిస్తున్న నిరుపేద కుటుంబాల వైద్య ఖర్చులు నిమిత్తం అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నగదు మంజూరు చేసి భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, తుమ్మలచెరువు సర్పంచ్ బండ్ల సంధ్యారాణి, మండల సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, చిలకా వెంకటరామయ్య, కంసాని సత్యనారాయణ, ముత్యాల నరసింహారావు,బండ్ల కాంతారావు, ఈసంపల్లి పున్నారావు, గ్రామ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు సభలో అమరులైన పసుపు సైనికులకు శ్రద్ధాంజలి ఘటించిన: కూరపాటి

**(ఖమ్మం-విజయంన్యూస్)** ఖమ్మంజిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రోడ్ షోలో జరిగిన తొక్కిసలాటలో 18 మంది గాయపడ్డారు. అందులో ఎనిమిది మంది మృతి చెందారు. ఈ సంఘటనకు తెలుగు రాష్ట్రాల టిడిపి శ్రేణులు దిగ్భ్రాంతి గురి చేసింది. దీనిలో భాగంగా ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ కందుకూరులో సభ మధ్యలో అపశ్రుతి అందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులైన మన కార్యకర్తల మృతి పార్టీకి తీరనిలోటనీ వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా అన్నారు. చంద్రబాబు నాయుడు స్వయంగా హాస్పిటల్ కి వెళ్లి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేశారు. వారంతా త్వరగా కోలుకోవాలని ఆయన హాస్పిటల్ వాళ్ళతోమాటాడారనీ, మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి పదిలక్షల రూపాయలు అందిస్తామన్నారు. వారికుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటుందని, ప్రతీ చిన్నవిషయానికీ దగ్గరుండి చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందనీ, భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకూడదని దేవున్ని ప్రార్థిస్తున్నాను అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ గారు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు అంతేకాక తెలంగాణ రాష్ట్రంలోని అన్నిచోట్ల టీడీపి నాయకులు అమరులైన పసుపు సైనికులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, నగర అధ్యక్షులు వద్దే0 విజయ్, రాష్ట్ర కార్యదర్శి సానబోయిన శ్రీనివాస్ గౌడ్, టిఎన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి భాస్కరరావు,తెలుగు యువత అధ్యక్షులు నల్లమల రంజిత్, నగర కార్యదర్శి గుండపిన్ని నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు మేడ శ్రీనివాస్, చింత నిప్పు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఎరుపెక్కిన ఖమ్మం గుమ్మం

## -ఎర్రజెండా కవాత్తు.. కదంతొక్కిన కమ్యూనిస్టులు
## -జనంతో నిండిన ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్
## - ఎరుపుకలర్ చీరెలు, టీషర్టులతో కవాత్తు చేసిన కార్యకర్తలు
## - వేలాధి మంది తరలివచ్చిన జనం.. అకట్టుకున్న ర్యాలీ
## - అభివాదం చేసుకుంటూ కదిలిన తమ్మినేని, పోతినేని
## - పాటలతో ఉర్రూతలూగించిన ప్రజానాట్యమండలి

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



కమ్యూనిస్టులు బలం తగ్గింది ,బలహీనపడ్డారు అని ప్రచారం జరుగుతున్న తరుణంలో మా బలం తగ్గలేదు.. మేము సై అంటూ సీపీఎం పార్టీ మరోసారి నిరూపించుకుంది. అంతా అయిపోయింది.. అధికార పార్టీకి తొత్తుగా మారారు అనుకుంటున్న తరుణంలో తమ్మినేని వీరభద్రం సంచలన ప్రకటన చేశారు. 20ఏళ్ల తరువాత సీపీఎం మరోసారి తనబలాన్ని చూపించుకుంది.. ఖమ్మం గుమ్మలో ఎర్రసైన్యం సత్తాచాటుకుంది.. చాలాకాలం తరువాత ఎర్రజెండాతో ఖమ్మం పురవీధులు ఎరుపుమయమైయ్యాయి.. సీపీఎం చేసిన కవాతు చూపరులను ఆకర్షించింది.. రెడ్ షర్ట్ వాలంటీర్లు ,ఎర్రచీరలు ధరించిన మహిళలతో జరిగిన కవాతు పురవీధులను పులకింప చేసింది . కదం తొక్కుతూ,పదం పడుతూ హృదంతరాలను గర్జిస్తూ సాగిన తీరు ఆకర్షించింది. వారిని అనుసరిస్తూ తమ్మినేని వీరభద్రం,బి వెంకట్ ,ఇతర నేతలు ప్రజలకు అభివాదం చేస్తూ వాహనంలో సభాస్థలి అయిన ఎస్ఆర్అండ్ బిజిఎన్ ఆర్ కళాశాల మైదానంలోకి చేరుకున్నారు . అంతకు ముందు ప్రజలు నిర్వాకుల అంచనాలకు మించి వచ్చారు. దీంతో మైదానం మొత్తం ప్రజలతో నిండిపోయింది. ప్రజానాట్యమండలి కళాకారులు పాటలతో బహిరంగ సభకు హాజరైన ప్రజలను ఉర్రుతలు ఊగించారు.

**గ్రాండ్ సక్సెస్ అయిన మహాసభడ..**ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజెఎన్ఆర్ మైదానంలో సీపీఎం పార్టీ ఏర్పాటు చేసిన మహాసభ అత్యదిక జనభా తరలిరావడంతో సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఇటీవల కాలంలో ఎన్నుడు లేని విధంగా సిపిఎం ఖమ్మం లో గురువారం నిర్వహించిన సభ గ్రాండ్ సక్సెస్ అయింది . సభకు నిర్వాహకులు అనుకున్నదానికంటే అధికంగా రావడంతో సంతోషం వ్యక్తం చేశారు . ఒక్క ఉమ్మడి ఖమ్మంజిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి ప్రజలు ప్రత్యేకించి వ్యవసాయ కార్మికులు తరలి వచ్చారు.ఇందుకు కోసం సిపిఎం కార్యకర్తలు గత రెండు మూడు నెలలుగా పడుతున్న శ్రమకు ఫలితం దక్కినట్లు అయింది. ఎర్రజెండా కవాతులో యువకులు,మహిళలు పాల్గొని దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో ఖమ్మం పురవీధులను హోరెత్తించారు . వేలాది మంది రెడ్ షర్టు వాలంటీర్లు, మహిళలు పాల్గొని కవాతు చేయడం నగరప్రజలను ఆకర్శించింది . సభకు ముఖ్యఅతిధిగా హాజరైన పినరాయ్ విజయన్ హైద్రాబాద్ నుంచి రోడ్ మార్గం ద్వారా ఖమ్మం కు చేరుకున్నారు .ఖమ్మంలో ప్రోటోకాల్ ప్రకారం విజయన్ కు అధికారులు భద్రతా కల్పించారు ఇక సభలో నాయకులు చేసిన ప్రసంగాలు ప్రజలను కట్టి పడేశాయి. కమ్యూనిస్టుల పని అయిపోయిందని అని ప్రచారం జరుగుతున్నా నేపథ్యంలో జరిగిన ఈ బహిరంగ సభ కమ్యూనిస్ట్ వ్యతిరేకుల నోరు మూయించిందనే చేప్పాలి. కేరళ సీఎం విజయన్ తోపాటు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని ప్రసంగం సిపిఎం విధానాలపై స్పష్టత లేని వారికీ స్పష్టత నిచ్చింది.ప్రధానంగా బీజేపీ పై నాయకులు బాణాలు ఎక్కుపెట్టారు. దేశంలో అనేక సమస్యలు ఉండగా మతసమస్యలపై రెచ్చగొట్టే ధోరణితో బీజేపీ చేస్తున్న యాత్రలపై తమ్మినేని మండి పడ్డారు. దేశానికి అన్నం పెడుతున్న అన్నదాత, దానికోసం పనిచేస్తున్న కూలీలు ఏమతం ? ఏకులం ? అని ఎవరు చూడరని, అన్నదమ్ముల్లా, అక్క చెల్లెల్లులా ఉంటున్న హిందూ,ముస్లిం, క్రిస్టియన్లను చీల్చి రాజ్యాధికారం కోసం బీజేపీ చేస్తున్న విచ్చిన్నకర రాజకీయాలను తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు . విద్య, వైద్యం, ఉద్యోగం, వేతనాల పెంపు, ప్రజల సంక్షేమం పై మాట్లాడని బీజేపీ మతాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటుందని దుయ్యబట్టారు .పొత్తులు ,ఎత్తులు ఎన్నికలు అసలు కాదు అసలు సమస్య దేశాన్ని విచ్చిన్నం చేస్తున్న బీజేపీని గద్దె దించేందుకు దేశప్రజలంతా ఐక్యం కావాలని అన్నారు . మునుగోడులో కమ్యూనిస్టుల మద్దతు లేకపోతె మేము గెలిచేవాళ్ళమే కాదని బీఆర్ యస్ నాయకులు అంగీకరిస్తున్నా విషయాన్నీ తమ్మినేని ప్రస్తావించారు . సీఎం కేసీఆర్ తో కలిసిన సందర్భంగా ప్రజల చార్టర్ ఆఫ్ డిమాండ్స్ ప్రస్తహించమని అందులో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్య కూడా ఉందని అన్నారు . పోడుభూములకు పట్టాలు, ధరణి,కౌలు రైతుల సమస్యపై వివరంగా సీఎం దృష్టికి తమవైఖరిని వెల్లడించి త్వరగా పరిస్కారం చేయాలనీ కోరామని అందుకు ఆయన సానుకూలత వ్యక్తం చేసారని అన్నారు. సీట్లు,పోటీలు,పొత్తుల విషయంలో వస్తున్నా వార్తలను ఖండించారు. ఇంకా ఎలాంటి నిర్ణయాలు జరగలేదని స్పష్టం చేశారు .సభలు జయప్రదం అయ్యేందుకు సహకరించిన ఖమ్మం జిల్లా ప్రజలకు తమ్మినేని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . సభకు ఇంతమంది తరలిరావడం ఎర్రజెండా ఖ్యాతిని చాటి చెబుతుందని అన్నారు .



# 'భద్రాచలం'ను విడదీయకండి

## -మేజర్ గ్రామపంచాయతీగా ఉంటేనే భద్రాచలం అభివద్ధి
## -భద్రాచలం నియోజకవర్గాన్నే కనుమరుగు చేస్తున్నారు
## -మండిపడిన భద్రాచలం ఎమ్మెల్యే పోడేం వీరయ్య
## -ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం




(భద్రాచలం-విజయంన్యూస్)

భద్రాచలం నియోజకవర్గం ఏ పాపం చేసుకుందో..? అర్థం కావడం లేదని, గతంలో భద్రాచలం నియోజకవర్గాన్ని వీడదీసి ఆగమాగం చేస్తే, ఇప్పుడు మహాపుణ్యక్షేత్రమైన, దక్షణఅయోద్యగా పిలవబడే భద్రాచలం దివ్యక్షేత్రమైన మేజర్ గ్రామ పంచాయతీని మూడుముక్కలాట చేస్తుండటం దారుణమని భద్రాచలం ఎమ్మెల్యే పోడేం వీరయ్య అన్నారు. జిఓ నెంబర్ 45 ద్వారా భద్రాచల పట్టణాన్ని మూడు పంచాయతీలుగా విభజిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాం పై భద్రాచలంలోని పుర ప్రముఖులు, మేధావులు,వ్యాపార,వర్తక, ప్రజా సంఘాలు, ఇతర పార్టీల అభిప్రాయం తెలుసుకునేందుకు భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య సారథ్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో భద్రాచల పట్టణ పుర ప్రముఖులు,వ్యాపార,వర్తక సంఘాలవారు,మేధావులు ఇతర పార్టీల నాయకులు మాట్లాడుతూభద్రాచల ప్రాంతానికి దేశంలోనే ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఎంతో విశిష్టత కలిగిన పుణ్యక్షేత్రాన్ని మూడు పంచాయతీలుగా విడగొట్టడం చాలా దుర్మార్గమైన ఆలోచన అని ఆరోపించారు. జీవో నెంబర్ 45 ద్వారా తీసుకువచ్చిన ఈ మూడు పంచాయతీల విధానానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజాప్రతినిధిగా పొదెం వీరయ్య చేసే ఏ పోరాటానికైనా సరే మేము ఆయనతో కలిసి పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. వ్యాపార,వర్తక,కులసంఘాలవారి అభిప్రాయాలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల భద్రాచల ప్రాంత ప్రజల నిర్ణయం తీసుకోకుండా, ఇక్కడి వ్యాపార వర్తక సంఘాల వారిని నట్టేట ముంచే విధంగా జీవో నెంబర్ 45 ద్వారా మూడు పంచాయతీలుగా భద్రాచలం విభజించడానికి నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని జీవో నెంబర్ 45 ఈ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు భద్రాచల ప్రాంత ప్రజలను,వ్యాపార,వర్తక కుల సంఘాల వారను కలుపుకొని ఒక కార్యచరణ రూపొందించి పోరాటం చేద్దామని,ఈ పోరాట సెగ హైదరాబాదుకు తగిలే విధంగా కార్యచరణ రూపొందించుకుందామని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు,చరుగుళ్ల శ్రీనివాస్,ఆడిసిమిల్లి జగదీశ్,కురిచేటి శ్రీనివాస్,సోమరూత్ శ్రీనివాస్, కృష్ణారెడ్డి, జిందా, సలీమ్, నాగేశ్వరరావు,బచెంచు సుబ్బారావు,బగోళ్ళ భూపతరావు, బులియన్ మర్చంట్ అధ్యక్షులు ఇజ్జాడ ప్రభాకర్, మల్లికార్జున్, బోర్వెల్ రంగారెడ్డి, గ్రీన్ బద్రాద్రి అధ్యక్షుడు కృష్ణ , గౌడ్ సంఘం నాయకులు శ్రీనివాస్, టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాస్,కుంచాల రాజారాం,ఎస్కే అజీమ్, అశోక్,వాసు,ప్రజా సంఘాల నాయకులు దాసరి శేఖర్,అల్లాడి పాల్ రాజ్, పూనెం కృష్ణ, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైధిలి రెడ్డి, బొలిశెట్టి రంగారావు, తాళ్లపల్లి రమేష్ గౌడ్, అడబాల వెంకటేశ్వరావు, బలుసు సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్, గండేపల్లి హనుమంతరావు, సరేళ్ళ వెంకటేష్, చింతిరేల సుధీర్, ఎడారి ప్రదీప్,త రుణ్ మిత్ర తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసేవారిని ఎప్పుడు పార్టీ గుర్తిస్తుంది

- వైయస్సార్ టిపి అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి.
- వైయస్సార్ తెలంగాణ పార్టీ నూతన కమిటీ పత్రాలు అందజేత .



(ఖమ్మం-విజయంన్యూస్):
వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో గ్రౌండ్ లేవల్ లో కష్టపడి పనిచేసేవారికి పార్టీ కచ్చితంగా గుర్తిస్తుందని పార్టీ అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి తెలిపారు. బుధవారం ఖానాపురం పార్టీ కార్యాలయంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకరాలు వైయస్ షర్మిల ఆదేశానుసారం వైయస్సార్ టిపి అధికార ప్రతినిధి, ఖమ్మం జిల్లా పరిశీలకులు పిట్ట రాంరెడ్డి అధ్యక్షతన ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి తుంపాల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం నియోజకవర్గం, ఖమ్మం నగర కమిటి ,ఖమ్మం నగర మైనారిటీ కమిటి, సేవాదళ్ విభాగము, నియోజకవర్గం లీగల్ సెల్, ఖమ్మం రైతు విభాగము, ఖమ్మం నియోజకవర్గం ఖమ్మం నగర యువజన కమిటి, ఖమ్మం నియోజకవర్గం మహిళా కమిటీ, నియోజకవర్గం ఖమ్మం నగర విద్యార్థి విభాగము, ఖమ్మం నగర ఎస్సీ విభాగము కమిటీ, నియోజకవర్గం ఖమ్మం నగర ఎస్టీ కమిటీ లను వేసి నియమక పత్రలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ టిపి పార్టీ లో కష్టపడి పని చేసే వారికి ప్రధానత ఉంటుందని అలాగే పార్టీని నమ్ముకున్న వారికి వెన్నంటూ ఉండి భద్రత కల్పిస్తుంది అన్నారు . ఎటువంటి స్వార్థం లేకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీ ఒక అభివృద్ధి కొరకు పాటుపడాలని అలాగే పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొని తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్కినేని సుదీర్, బీరెల్లి శ్రీనివాస రెడ్డి , ఆలస్యం సుధాకర్, మర్రి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు తుమ్మా అప్పిరెడ్డి, ఆలస్యం రవి, యూత్ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, పత్తిపాటి అప్పారావు, సేవాదాల్ విభాగం ఉదయ్ కుమార్, జక్కుక కరుణాకర్, నజీర్, లీగల్ సెల్ శాంతయ్య, వివిధ కమిటీల సభ్యులు , తదితరులు పాల్గొన్నారు

## జనవరి 8న రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**టి.యు.డబ్ల్యూ.జే జిల్లా కోశాధికారి తోట కిరణ్**



**సత్తుపల్లి డిసెంబర్ 29(విజయంన్యూస్)**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ, వారికి అండగా నిలుస్తున్న టి.యు.డబ్ల్యూ.జే యూనియన్ రాష్ట్ర మహాసభలు జనవరి 8 న హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కోశాధికారి తోట కిరణ్ తెలిపారు. గురువారం స్థానిక కళాభారతిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా మహాసభలు పూర్తిచేసుకుని కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నామన్నారు. త్వరలోనే సత్తుపల్లి డివిజన్ కమిటీని కూడా ప్రకటించబోతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర మహాసభలకు సత్తుపల్లి డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఈ.సీ మెంబర్ ఓబిలిసెట్టి రామరావు, డివిజన్ నాయకులు జెమ్ముల రాజేష్ రెడ్డి, బొల్లిపోగు సురేష్, పురేటి శ్రీనివాస్, నల్లంటి మోహన్, మాచినేని రాజ, ఈదుల రమేష్, జోలపల్లి శ్రీనివాస్, ఐ. శ్రీనివాస రావు, ఎం.డి రఫీ, బండారు ఉమ, మేహరాజ్,

# బీజేపీ దేశాన్ని విచ్ఛినం చేస్తోంది

- బీజేపీకి వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేస్తాం
-సీఎం కేసీఆర్ అదేబాటలో ఉంటే ఆయనతో కలిసే వెళ్తాం
- తెలంగాణ గడ్డపై బీజేపీ పప్పులను ఉడకనీయబోం
- పొత్తుల విషయం జాతీయ పార్టీ చూసుకుంటుంది
- మాజీ ఎంపీ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సంచలన వ్యాఖ్యలు










(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
బీజేపీ దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రపన్నుతున్నదని, అలాంటి కుట్రలను కమ్యూనిస్టు పార్టీలు భగ్నం చేసేందుకు సిద్దంగా ఉన్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. బీజేపీ వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేసేందుకు ఎలాంటి బేషజాలు లేవన్నారు. బీజేపీకి ఎవరు వ్యతిరేకంగా పనిచేసిన, సీఎం కేసీఆర్, షర్మిళ, ప్రవీణ్ కుమార్ ఎవరు కేంద్రానికి వ్యతిరేకంగా పనిచేసిన వాళ్లతో కలిసి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఎక్కడ అని వాగుతున్న వారికి లక్షలాది వచ్చి నోర్లు మూయించిన ప్రతిఒక్కరికీ ఎర్రెర్రని దండాలు అని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయకూలీలకు రక్షణ కోసం సమగ్ర చట్టాలు చేయాలని ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంట్లో ప్రస్తావించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటికీ మన పాలకులు ఆ చట్టాలను తీసుకురాలేదని విమర్శించారు. పైగా, వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకుగానూ మూడు రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చారని తెలిపారు. తమనెవ్వరూ ఏమి చేయలేరని విర్రవీగుతున్న సమయంలో ప్రధాని మోడీ, అమితా మెడలు వచ్చి ఆ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేసిన ఘనత ఢిల్లీ రైతాంగ పోరాటానికి ఉందన్నారు. ఆ పోరాటంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల కృషిని ప్రస్తావించారు. ఖమ్మం జిల్లాకు సాగు నీళ్ల కోసం పాదయాత్ర చేసిన ఘనత సీపీఐ(ఎం)చేనన్నారు. పొత్తులు, సీట్ల కోసం తామెప్పుడూ ప్రయత్నించలేదనీ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే తమకు ముఖ్యమని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా సీఎం కేసీఆర్కు 20 అంశాలపై నివేదిక ఇవ్వగా అందులో కొన్నింటిని పరిష్కరించేందుకు ఆయన ముందుకొచ్చారని చెప్పారు. ఎన్ఎస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళలో ప్రతి క్వింటా ధాన్యంపై ఎల్డీఎఫ్ ప్రభుత్వం మద్దతు ధర కంటే రూ.800 అదనంగా ఇస్తున్నదనీ, దీని ఫలితంగా ఎకరాకు రైతుకు అదనంగా రూ.24 వేలు దక్కుతున్నదని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర అందుబాటులోకి వస్తే ఇలాంటి ప్రయోజనాలే వస్తాయనీ, ఇక్కడా దీని కోసమే తాము పోరాడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో మత సమైక్యతను దెబ్బతీసేలా బీజేపీ యత్నిస్తున్నదన్నారు. అన్ని మతాల వారూ వరుసలు పెట్టుకుని పిలుచుకునే సంప్రదాయమున్న తెలంగాణ గడ్డపై బీజేపీ పప్పులను ఉండకనీయబోమన్నారు. మత ఘర్షణలు సృష్టించో, ఎమ్మెల్యేను కొని పలు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన బీజేపీ తీరును ఎండగట్టారు. మునుగోడులో బీజేపీని ఓడించేందుకు టీఆర్ఎస్కు మద్దతిచ్చినప్పటికీ ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరాటాలు ఎప్పటిలాగే చేస్తుందని స్పష్టం చేశారు.

**మిగులు భూమి పంపిణి చేయకపోతే.. ఎర్రజెండాలు పాతి దక్కించుకుంటాం: బి.వెంకట్**

భారతదేశంలో కావాల్సినంత ప్రభుత్వ భూమి ఉందని, తెలంగాణ రాష్ట్రంలో అనుకున్నదానికంటే ఎక్కువ ప్రభుత్వ భూమి ఉందని, అలాంటి భూమిని రైతులకు, పేదలకు పంపిణి చేయమంటే కావాలనే ప్రభుత్వం తాత్సారం చేస్తోందని, మిగులు భూమి లేదని కుంటి సాకులు చెబుతుందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. మిగులు భూమి చూపిస్తాం, రైతులకు, పేదలకు పంపిణి చేయడానికి సిద్దమేనా..? అని ప్రశ్నించారు. కష్టజీవులకు అండగా ఉండేది కమ్యూనిస్టులేనన్నారు. వ్యవసాయాన్ని అంబానీ, ఆదానీలకు అప్పగించే కుట్రలో మోడీ సర్కారు ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని మిగులు భూమిని తాము చూపెడతామనీ, దాన్ని పంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం సిద్ధమా అని ప్రశ్నించారు. మహాసభలో కార్యాచరణ రూపొందించుకుంటామనీ, రానున్న రోజుల్లో రాష్ట్రంలో భూపోరాటాలు చేస్తామన్నారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం కొట్లాడుతామని చెప్పారు. దేశానికి కేరళ మోడల్ అవసరమని నొక్కిచెప్పారు. మతానికి, రిజర్వేషన్లకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడో మహాసభల ఆహ్వాన సంఘం చైర్మెన్ రవీంద్రనాథ్, ఏఐఏడబ్ల్యూయూ అఖిల భారత అధ్యక్షులు విజయరాఘవన్, కేరళ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చంద్రన తదతిరులు హాజరైయ్యారు.

# సర్వసభ్య సమావేశంలో సమస్యలపై ఎక్కు పెట్టిన.. ఎంపీటీసీ కొండూరి కిరణ్ కుమార్



**కల్లూరు డిసెంబర్29(విజయం న్యూస్)**
మండల పరిషత్తులో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. పెండింగ్ లో వున్న ఆసరాపెన్షన్,అంగన్వాడీ టీచర్లు కి పని భారం,వారిని ఒత్తిడికి గురి చేయకుండా బీఎల్వో డ్యూటీలను వేరే డిపా ర్ట్మెంట్ కి అప్పచెప్పేలా చూడాలని,అధికారు లకు చూచించినారు.అధికారులు ఎంక్వైరీకి వచ్చినపుడు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలి యచేయాలని సూచించారు.ప్రభుత్వ కార్యక్ర మాలలో ప్రోటోకాల్ పాటించాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు,ఎంపీడీఓ రవి కుమార్,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రమజీవుల ఎరుపు మెరుపు

**-ఖమ్మంలో కదంతొక్కిన వ్యవసాయ కార్మికులు - ఊళ్లకుఊళ్లు కదలడంతో ఉప్పెనైన నగరం**
**- అదిరిన కవాత్... దద్దరిల్లిన కళా దరువులు - చద్ది మూటకట్టుకుని... చంకన బిడ్డను ఎత్తుకుని...**
**-విద్యుత్ పోరాట వీరుడు రామకృష్ణకు లాలసలాం..**
**- వేలాది మందితో ప్రదర్శన... మూడు కి.మీ పైగా జనం**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

కదం తొక్కుతూ... పదం పాడుతూ... కవాతు చేస్తూ... కోలాటమాడుతూ... చద్ది మూట కట్టుకుని... చంకన బిడ్డను ఎత్తుకోని...ముసలి ముతక... ఆడామగ... యువతీ యుకులు... ఊళ్లకు ఊళ్లు కదలడంతో ఉప్పెనయ్యెను ఖమ్మం నగరం... ఎరుపు.. ఎరుపు.., ఎరుపు... ఎరుపు.. ఎటు చూసినా ఎరుపు ఎ మెరుపు...కూలి రైతుల చెమటచుక్కలతో తడిసిపోయెను ఖమ్మం నగరం... తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) రాష్ట్ర మూడో మహాసభల సందర్భంగా గురువారం నగరంలో నిర్వహించిన బహిరంగ సభకు వేలాదిగా జనం తరలిరాగా... దీనికి ముందు నిర్వహించిన ప్రదర్శన కనీవినీ ఎరుగని రీతిలో సాగింది. మూడు కిలోమీటర్లకు పైగా బారులుదీరిన వేలాది మంది జనంతో ర్యాలీ ఆకట్టుకుంది. మాజీ పార్లమెంట్ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తమ్మినేని వీరభద్రం ఈ ర్యాలీని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో ప్రారంభించారు. సభా ప్రాంగణం ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదాన ప్రవేశ ద్వారం నుంచి కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయనను స్వాగతించారు. మార్గంమధ్యలో జడ్పీ సెంటర్ వద్ద విద్యుత్ పోరాట వీరుడు సత్తెనపల్లి రామకృష్ణ స్మారక స్థూపం వద్ద రెడ్ షర్ట్ వాలంటీర్లు తమదైన శైలిలో నివాళులు అర్పించారు.

**- ఎరుపుమయం...**

ఖమ్మం ఎరుపుమయం అయింది. ఈ ప్రదర్శనలో ఎర్రచీరలు ధరించిన మహిళలు సుమారు 3000 మంది, ఎర్రచొక్కాలు, ఖాకీ పాయింట్లు, తలకు రెడ్ టోపీలు పెట్టుకుని,ఐదువేల మంది బూట్ల చప్పుడుతో సాగిన రెక్క వాత్ ఆకట్టుకుంది. మహిళలు కోలాట మాడుతూ ముందుకు సాగగా... ఎర్రసేన రెడ్ వాలంటీర్లు 'ఏక్ దో ఏక్' అంటూ చేసిన శబ్దంతో నగరం మార్మోగింది. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, నాయకురాలు బుగ్గవీటి సరళ మహిళలతో కలిసి కోలాటమాడుతూ ర్యాలీకి మరింత ఉ త్సాహం తీసుకొచ్చారు. చిన్నారులు సైతం ఎరుపు మురిపాన్ని చూపుతూ కవాతో ముందుకు నడిచారు. వృద్ధులు సైతం దద్దరిల్లేలా డప్పు దరువు వేశారు. సీఐటీయూ నగర నాయకులు నర్రా రమేష్ కూతురు లోహిత ఏఐఏడబ్ల్యూయూ జెండాలు 42 పెట్టుకుని బైక్ నడుపుతూ చేసిన విన్యాసాలు అదరహో అనిపించాయి. గిరిజనుల కొమ్ము నృత్యం, బంజారా నృత్యాలు ప్రదర్శనకు హైలెట్ గా నిలిచాయి.

రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది చద్దిమూటలు కట్టుకుని, వాటర్ బాటిల్స్, క్యాన్లు వ్యాన్లు, లారీలు, బస్సుల్లో వేసుకుని కదలివచ్చి ర్యాలీలో పాల్గన్నారు. కొందరు బిడ్డలను సైతం చంకలో వేసుకుని ర్యాలీకి హాజరయ్యారు. కేరళ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చంద్రన్ సైతం ఈ ప్రదర్శనను చూసి ముగ్ధులయ్యారు. ఓపెన్ టాప్ వ్యాన్ పైనుంచి తన సెల్ఫోన్ కెమెరాతో ర్యాలీ దృశ్యాలను బంధించారు. పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన మయూరి సెంటర్, పాతబస్టాండ్, పాత ఎల్బీసీ ఆఫీస్ మీదుగా జడ్పీ సెంటర్కు చేరాక విద్యుత్ పోరాట వీరుడు సత్తెనపల్లి రామకృష్ణ స్మారక స్థూపం వైపు అందరూ మళ్లీ జోహార్లు అర్పించారు. లాలలాం సత్తెనపల్లి రామకృష్ణ అంటూ నివాళి అర్పించారు,

**- సీఎం పినరయ్ కు అపూర్వ స్వాగతం....**

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు అపూర్వ స్వాగతం లభించింది. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఖమ్మం వచ్చిన ఆయనకు స్థానిక సుందరయ్య భవన్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం నేతలు తమ్మినేని వీరభద్రం, బి. వెంకట్, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వర్లు, మెరుగు సత్యనారాయణ తదితరులు రెడ్ షర్ట్ వాలంటీర్లు, బంజార మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. సుందరయ్య భవన్లో కి సీఎంను తోడ్కొని వెళ్లారు. భవన్ ప్రవేశంలో ఉన్న సుందరయ్య విగ్రహానికి విజయన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. సంఘం ఆవిర్భావకులు సుందరయ్యకు లాల్సాలాం చేశారు. కొద్దిసేపు కార్యాలయంలో గడిపిన ఆయన ఆ తర్వాత స్థానిక ఎన్నెస్పీ గెస్ట్ హౌస్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆయన్ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు. ఆ పార్టీ జిల్లా నాయకులతో పాటు ఐఎంఏ డాక్టర్లు, ఐలూ నాయకులు, విద్యుత్ ఉద్యోగసంఘాల నేతలు, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు, ఆవాజ్, ఐటీ హబ్ కంపెనీల ప్రతినిధులు తదితరులు సీఎంకు వినతిపత్రాలు సమర్పించారు. పలు పాఠశాలల చిన్నారులు సీఎంను కలిశారు.








